మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8

- జిల్లా గ్రంథాలయ ప్రారంభోత్సవంలో అధికారుల సమన్వయ లోపం
- శంకుస్థాపన శిలాఫలకం లేదంటూ అభ్యంతరాలు
- పార్టీ కార్యక్రమంలా కార్యకర్తల హడావిడి
- మంత్రి రాక మూడు గంటల ఆలస్యం
- తప్పు ఎమ్మెల్సీ పై నెట్టేందుకు మున్సిపల్ అధికారుల యత్నం
- ఎమ్మెల్సీ చివాట్లతో శిలాఫలకం తాత్కాలిక ఏర్పాటు
- అధికారుల పాత్ర నామమాత్రం
- జర్నలిస్టుల విధి నిర్వహణకు కార్యకర్తల అడ్డు




# ప్రభుత్వ కార్యక్రమమా ? ప్రైవేట్ ఫంక్షనా ..?



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ ప్రారంభోత్సవం నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం గందరగోళంగా మారింది. ఉదయం 11 గంటలకు ప్రారంభోత్సవం, ప్రమాణస్వీకారం ఉంటుందంటూ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది అయితే మంత్రి ఉదయం 11 గంటలకు వస్తాడని మినిట్ టు మినిట్ ప్రోగ్రాం లో అధి కారులు తెలియచేసినప్పటికీ మధ్యాహ్నం రెండు గంటలకు మంత్రి జూపల్లి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈలోగానే ప్రమాణ స్వీకారోత్సవం ముగించి ప్రసంగ కార్యక్రమాలు కొనసాగించారు. భవన ప్రారంభోత్సవం కాకుండానే లోపల సభ నిర్వహించడం ఆ సభకు విద్యావంతులు మేధావులు అసలు ఆ లైబ్రరీని ఉపయోగించుకునే వ్యక్తుల కన్నా రాజకీయ పార్టీకి

మిగతా 2లో

**ఆచూకి లేని అధికారులు..**

గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారికంగా పిలిచిన పౌర సంబంధాల శాఖ అధికారి కానీ, ఆ శాఖ ప్రతినిధులు కానీ ,గ్రంథాలయ అధికారులు కానీ ,భవన నిర్మాణం బాధ్యతలు నిర్వహించిన మున్సిపల్ అధికారులు కానీ పిలిచిన జర్నలిస్టులకు వారి విధి నిర్వహణ చేసుకునే అవకాశం కల్పించేందుకు కూడా శ్రద్ధ చూపకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

## పాఠశాలల పురోభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

- సింగోటంలో ఆదునీకరించిన పాఠశాల భవనాలను ప్రారంభించిన మంత్రి
- విద్యార్థుల రోజువారి దినపత్రికలకు పదివేల రూపాయలను అందజేసిన మంత్రి
- సింగోటం గ్రామానికి ప్రతి ఇంటి పై సోలార్ విద్యుత్ ప్లాంట్
- పర్యాటక, సాంస్కృతిక, ఎక్షైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు







**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పిల్లలకు కుటుంబమే మొదటి బడి తల్లిదండ్రులే తొలి గురువులు వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకమని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సింగోటంలో రూ. 40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ భవనాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పా టు చేసిన చర్చిద్దాం..విద్యార్థుల భవిష్యత్ కోసం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ...

మిగతా 2లో





## అన్ని అనుమతులను వేగంగా జారీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని అనుమతులను వేగంగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అధికారులు పరిశ్రమల స్థాపనకు కావలసిన అనుమతుల గురించి సమీక్షించారు. జిల్లాలో 6(ఎస్సీ), 9 (ఎస్టీ) యూనిట్లకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీని మంజూరు చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కావలసిన అనుమతులను వేగంగా జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) కార్యక్రమం కింద జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులను ఇందులో ఎన్రోల్మెంట్ చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా, ఇందులో జిల్లాలోని పరిశ్రమలను సైతం ఎన్రోల్మెంటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంపై యువతలో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి ఎగుమతుల ప్రమోషన్ కమిటీ ( డిఎల్ఈపిసి ) గురించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద జిల్లా నుంచి ఎగుమతులు చేసే ఉత్పత్తులకు సంబంధించి కార్యచరణను ఆమోదించడం జరిగిందన్నారు. అదేవిధంగా, ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ స్కీం కింద 20, 21 ఏళ్ల వయసున్న, చదువు పూర్తయిన విద్యార్థులను ఇందులో ఎన్రోల్ చేసుకునేలా ఉన్నత విద్యాశాఖ అధికారులు, ఐటిఐ కళాశాల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం గురించి మాట్లాడుతూ పెండింగ్ అప్లికేషన్స్ త్వరగా క్లియర్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ రఘునాథ్, ఏజీఎం నాగేష్, బిఐఎస్ అధికారిణి, డిఆర్డిఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బిరం సుబ్బారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఈడి మల్లికార్జున్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజ అమ్మిన వారిపై కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు, తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, అన్నారు .సోమవారం రోజు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస రావు ఒక ప్రకటనతో తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు శిక్షతోపాటు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగి స్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## నేటి నుండి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

### - హాజరు కానున్న రాష్ట్ర మంత్రులు దామోదర రాజ నరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థులను విద్యార్థుల్లో శాస్త్ర.సాంకేతిక అంశాలపట్ల ఆసక్తి పెంపొందించడంలో పాటు నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించేందు కోసం రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జనవరి 7,8,9 తేదీల్లో జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వికెఎం, ఎన్ఎంఐ ఎం ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఎన్‌సిఈఆర్.టి,ఎస్. సీఆర్టీ ప్రతి ఏటా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థుల సృజనకు పనను పెట్టేలా దేశవ్యాప్తంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ఒక్కోసారి ఒక్కో జిల్లాలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ ఏడాది మహబూబ్ నగర్ కు అవకాశం దొరికింది .14 ఏళ్ళ తర్వాత మళ్ళీ రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనలకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కానుంది జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రత్యేక పర్యవేక్ష వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.జిల్లా గౌరవం ఇనుమడింపజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేదిక నిర్మాణం, రిజిస్ట్రేషన్, పార్కింగ్, భోజనాలు తయారి, పార్కింగ్, రవాణా, వసతి

మిగతా 2లో

## విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యా బోధన అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులతో వీటిని తీర్చిదిద్దుతామని అన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధుల్లో రూ. 8 కోట్లు విద్యాభివృద్ధికే కేటాయించినట్లు చెప్పారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు ఆంగ్ల దినపత్రికలకై తక్షణమే దినపత్రికలు తెప్పించేలా మంత్రి పదివేల రూపాయలను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి ఉన్నత ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల దినపత్రికలతో పాటు డిక్షనరీలను అందించేందుకు మంత్రి నిధుల నుండి ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. సింగోటం గ్రామంలో ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిఎస్ఆర్ నిధుల నుండి మంత్రి ఒక కోటి రూపాయలను మంజూరు చేసేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. తద్వారా విద్యుత్ ఇంటి అవసరాలతో పాటు ప్రతి నెల ప్రతి ఇంటికి 3 వేల రూపాయల ఆదాయం కూడా సమకూరుతుందని 3కేవి సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాట్లకి కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సింగోటం ఉన్నత పాఠశాలను తాను గతంలో సందర్శించినప్పుడు అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో పాఠశాలలకు గదుల నిర్మాణంతోపాటు ప్రాంగణం ఎంతో అభివృద్ధి చెందిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, పి ఆర్ ఈ ఈ శ్రీనివాస్, సింగోటం మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోగాల కోసం అంశాల వారిగా గదుల కెటాయింపును అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. 33 జిల్లాలు 2500 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు 33 జిల్లాల నుండి 2500 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు వస్తున్నారు. వీరికి ఏలోటు లేకుండా రవాణా వసతి ఏర్పాట్లను కల్పించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. ప్రతిరోజు 3500 మందికి సరిపడ వంటకాలను సిద్ధం చేస్తున్నారు. బాలురకు స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలలో బాలికలకు బాలానగర్ కె.జి.బి.విలో వసతి కల్పించారు. ప్రధానమైన అంశాలు ఇవి వైజ్ఞానిక ప్రదర్శనలో 1. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత, 2. రవాణా కమ్యూనికేషన్ 3. సహజ వ్యవసాయం 4. విపత్తుల నిర్వహణ 5. గణిత నమూనాలు ఆలోచనలు 6 వ్యర్థాల నిర్వహణ 7 వనరుల నిర్వహణ వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ప్రయోగాలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్న జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ,రాష్ట్ర అర్%ఙ%బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించేందుకు కోసం ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు.

## పిడీఎస్‌రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** నిడ్జింత గ్రామానికి చెందిన మాణిక్యం రాఘవేందర్ అలియాస్ రాము అనే వ్యక్తి అక్రమంగా తన ఇంట్లో పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మద్దూరు పోలీసులు ఆదివారము రాత్రి దాడులు నిర్వహించి 30 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి. ఆనంద్ పంచనామా అనంతరం రాఘవేందర్ , అలియస్ రాము పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూరు ఎస్సై రామ్ లాల్ తెలిపారు, గ్రామస్తులేమో రాము ఇంట్లో 100 క్వింటల్లు రైస్ దొరికినట్టు చెపుతున్నారు.

## సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు : సైనిక స్కూల్ విద్యార్థి శ్రీ పాల్ రెడ్డి

**మద్దూరు మేజర్ న్యూస్ :** సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు,దేశ సేవ చేసే భాగ్యం కలుగుతుందని సైనిక్ స్కూల్ విద్యార్థి జట్రం శ్రీపాల్ రెడ్డి తన అనుభవాలను మేజర్ న్యూస్ తో పంచుకున్నారు.తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి పాలమూరు జిల్లా లోని మద్దూరు మండ లం లోని చెన్వెర్ గ్రామానికి చెందిన జట్రం సొంభూపల్ రెడ్డి శ్రీదేవి ల మొదటి కుమా రుడు ఒకటవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పాల మూరు కేంద్రంలో విద్య అభ్యసించాడు.నేడు తమిళనాడులో రాష్ట్రంలో అమరావతినగర్ సైనిక పాఠశాలలో 7 వతరగతి చదువుతున్నట్లు విద్యార్థి జెట్రెం శ్రీ పాల్ రెడ్డి తెలిపారు సైనిక పాఠశాలలో చదివి దేశంలో కోసం సేవ చేస్తూ నా తల్లిదండ్రుల ఆశయం నేరా వేర్చుతాన్నారు తెలంగాణా లో చాలామంది. విద్యార్థులు సైనిక స్కూల్ లో అర్హత సాధించి దేశం కోసం సేవ చేయాలన్నారు సైనిక స్కూల్ దరఖాస్తు చివరి తేదీ జనవరి13వ తేదీ లోపు 2025 -26 సంవత్సరానికి గాను 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.సైనిక్ స్కూల్లో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలు మన ఆలయాలు : విహెచ్‌పి జాతీయ మీడియా కన్వీనర్ రావిపోతుల శశిధర్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** హిందూ సంస్కృతి ,సంప్రదాయాలకు మూల స్తంభాలైన దేవాలయాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి హిందూ పై ఉందని విశ్వహిందూ పరిషత్ జాతీయ కన్వీనర్ రావిపోతుల శశిధర్ పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ ఆవరణలో వి హెచ్ పి ఆధ్వర్యంలో శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ కార్యక్రమ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తిరుమల తిరుపతి ఏడుకొండలలాగే పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ఈనెల 11న ద్వాదశి రోజున గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ గిరి ప్రదక్షణకు జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి హిందువులు, భజన మండలి, సత్సంగ సభ్యులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ప్రతి గ్రామంలో సత్సంగ్ సభ్యులు ఆలయాల పరిరక్షణయే ద్యేయంగా దీక్షపూనాలని ఆయన కోరారు.ఆలయాలలో స్వామివారి దర్శనానికి ధరలు నిర్ణయించి నిరుపేద భక్తులను భగవంతునికి దూరం చేస్తున్నారన్నారు.దేవాలయాలు ప్రభుత్వ కధంబ హస్తాలలో ఉన్నాయని వాటిని ధార్మిక సంస్థలకు అప్పగించి బీద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఉచితంగా స్వామివారి దర్శనం కల్పించాలన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ చట్ట సవరణ చేయాలని, ఆలయాలలో అన్యమతస్తులను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.మనలోని అసమానతలను ఆసరా చేసుకుని ఇతర మతాలవారు మతమార్పిడిలను ప్రోత్సహిస్తున్నారని అలాంటి వాటిని అరికట్టేందుకు హిందువులు ఐక్యతతో పని చేయాలన్నారు. పూర్వము ఆలయాల పోషణకై భూములు ఇస్తే నేడు ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని తద్వారా ఆలయాల పోషణ జరగడం లేదన్నారు. మహిమాన్వితమైన శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మరుసటి రోజు గిరి ప్రదక్షణ కార్యక్రమానికి అంకురార్పణ చేస్తున్నామని ఈ పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు జిల్లా యంత్రాంగమైన దేవాదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ ,ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. విశ్వశాంతికై విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని, హిందువుల అనైక్యత కారణంగానే హిందూ పండుగలు, సంస్కృతిపై దాడి జరుగుతుందని ఈ యొక్క దాడిని ప్రతి హిందువు ఖండించాలన్నారు.దాతల సహకారంతోనే శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం అభివృద్ధి చెందింది తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి అభివృద్ధి జరగలేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి తెలిపారు.శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ విశిష్టతను రాష్ట్రవ్యాప్తం చేసేందుకు ఈ గిరి ప్రదక్షణ ఎంతో పడుతుందని శివానంద స్వామి తెలిపారు.ఈ సమావేశంలో జానపీఠం రగ్గోత్తమ ఆర్య, విహెచ్ పి నాయకులు రాచాల జనార్ధన్, శివయ్య, విహెచ్‌పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన మైత్రి క్రీడలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. ఎస్పి రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీసులు, ప్రజలకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో " జన మైత్రి" పేరుతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్పి రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. శాంతికి సూచకంగా పావురాలను బెలూన్లను గాలిలోకి వదిలారు. అనంతరం టాస్ వేసి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి, కాసేపు క్రికెట్ బాటింగ్, వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్యలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరిచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయని చెప్పారు. సెలవులు వచ్చినప్పుడు యువత ఇతర పోకడలకు పోకుండా క్రీడలను ఆడాలన్నారు. డయాబెటిస్, రక్తపోటు వంటి వ్యాధులను చేరకుండా ఉంచేందుకు క్రీడలు ఉపయోగపడతాయని చెప్పారు. కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాలుపంచుకోవాలని, ఎస్పీ కార్యాలయ మైదానంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలు భయం వీడాలని, సాధారణ ప్రజల పట్ల పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చని, ప్రజల్లో భయం పోగొట్టేందుకే ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా నేరాల కట్టడిలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, డిఎస్పీ లు వెంకటేశ్వరా రావ్, ఉమా మహేశ్వర రావ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పోలీసులు, క్రీడాకారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలు : ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్ స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యానాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కార్యక్రమమా? ప్రైవేట్ ఫంక్షనా?

(మొదటిపేజీ తరువాయి)

తరలించినట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. నాగర్‌కర్నూల్ లైబ్రరీ నూతన భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ శంకుస్థాపన చేశారు ఆ తర్వాత పనులు నత్త నడకన నడిచి ఎట్టకేలకు పూర్తయ్యాయి .సోమవారం ఉదయం 11 గంటలకు భవన ప్రారంభోత్సవంతో పాటు నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఉదయం ప్రారంభోత్సవానికి ముందు భవనం లోపలికి వెళ్లే దారికి కుడివైపున ప్రారంభోత్సవ శిలాఫలకం మున్సిపాలిటీ సంబంధించి చైర్మన్ కౌన్సిలర్ల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఉంచారు ఎడమవైపు ఉంచాల్సిన శంకుస్థాపన శిలాఫలకాన్ని పెట్టకపోవడంతో కొందరు అభ్యంతర పెట్టారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు ఎమ్మెల్సీ వద్దన్నాడు అంటూ తప్పు ఎమ్మెల్సీ పై నెట్టేందుకు ప్రయత్నించి నట్లు తెలిసింది. విషయం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి రావడంతో తాను ఎప్పుడు చెప్పానంటూ అది సరైన పద్ధతి కాదని చిల్లర పనులు చేయవద్దంటూ వార్నింగ్ ఇవ్వడంతో హడావిడిగా లోపల ఉంచిన శిలాఫలకాన్ని తీసుకువచ్చి తాత్కాలికంగా ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా అచ్చంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతకు లైబ్రరీ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది .జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అచ్చంపేట నుండి కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు .భవన ప్రారంభోత్సవం కాకుండానే ప్రమాణస్వీకారం ,ప్రసంగ కార్యక్రమాలు, సన్మానాలు కొనసాగించారు ఈ క్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకు కవరేజీ కోసం వెళ్ళిన జర్నలిస్టులకు అవమానం మిగిలింది. కొందరు కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట కార్యకర్తలు మీది ఏ పేపరు ఏ ఛానల్ అంటూ ఆరా తీయడంతో పాటు మీరు పక్కకు కూర్చోండి తర్వాత తీసుకోండి డిస్టర్బ్ అవుతుంది అంటూ జర్నలిస్టులను పక్కకు వెళ్లి పోవాలంటే హెచ్చరించడంతో ఇబ్బందికరంగా మారింది .ఇందులో కొందరు జర్నలిస్టులు అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పిన వ్యక్తితో ఘర్షణకు దిగే పరిస్థితి ఏర్పడింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇది పూర్తిస్థాయి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలా మార్చి వేయడం పట్ల జర్నలిస్టులకు అవమానం కలిగేలా వ్యవహరించడం పట్ల జర్నలిస్టులు తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా మంత్రి జూపల్లి ఉదయం 11 గంటలకు రానున్నట్లు అధికారిక సమాచారం ఇవ్వగా మూడు గంటలు ఆలస్యంగా అంటే మధ్యాహ్నం రెండు గంటలకు గ్రంథాలయం వద్దకు చేరుకొని శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇదిలా ఉండగా దాదాపు కొంత అటు ఇటు సమయంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది మంత్రి కోసం ఎదురుచూస్తున్న కార్యకర్తలు ప్రధానంగా గ్రామీణ మహిళలు ఇతరులను ఈ లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తీసుకురావడం సుదీర్ఘ ఉపన్యాసాలతో విసుగు తెప్పించేలా వ్యవహారం మారిపోయింది. మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారకార్యక్రమం కూడా తీవ్ర జాప్యం ఏర్పడింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలియజేశారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్ కొండ వివేకానంద చౌరస్తాలో భీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నారాయణపేట భీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు( మాజీ ఎమ్మెల్యే) ఎస్. రాజేందర్ రెడ్డి పిలుపుమేరకు రైతుల కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, మాజీ సర్పంచ్ టి .రాము, భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీ0 రెడ్డి ,రాజా వర్ధన్ రెడ్డి ,రాజ్ కుమార్, కాజా, నాగేష్, కురుమయ్య, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు ఎంతో అవసరం

### - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ, అశోక్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు ఎంతో అవసరమని కల్వకుర్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ, అశోక్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం కల్వకుర్తి పరిధిలో రేడియం లేకుండా తిరుగుతున్న వాహనాలకు రేడియం స్టిక్కర్ వేయించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళలో తిరిగే వాహనాలకు రేడియం స్టిక్కర్లు లేక అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు, రేడియం స్టిక్కర్లతో ముందు ఏ వాహనం వెళ్తుందో గుర్తించే అవకాశం ఉందని, ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్ తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వాహనదారులకు అవగాహన కల్పించారు, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు, ఆయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## సర్వే నంబర్ 293 మరియు 68 నంబర్లలో చర్చికి కేటాయించిన స్థలాన్ని చర్చికి అప్పగించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీలో 1952 సంవత్సరంలో సీయోను ఎంజి చర్చ నిర్మించారని దానికి క్రైస్తవ సోదరులు అందరూ కలిసి యూనస్ పంతులును ఫాదర్గా నియమించడం జరిగిందని క్రైస్తవ సోదరుల కోరిక మేరకు 1953-54 లో అచ్చంపేట పట్టణంలో గల సర్వే నంబర్ 293 లో 4.32 68 సర్వే నంబర్లు 1.32 ఎకరాల భూమిని చర్చి పేరు విన రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలు లేనందున నాటి చర్చి పాస్టర్ యూనస్ పంతులు పేరుమీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, కాలక్రమమైన అట్టి భూమిని వారి వారసులు వారి పేరున మార్చుకుంటూ వచ్చారని, మారుతూ వచ్చిందని కానీ నిజానికి చర్చికి చెందిన భూమి అని, అట్టి భూమిని మా క్రైస్తవ చర్చి సభ్యులకు నిర్వాహకులకు తెలియకుండా దొంగ చాటుగా ఇతరులకు విక్రయించారని చర్చి భూమిని ప్రవేట్ భూమి మీద చూపిస్తూ తప్పుడు పద్ధతిలో క్రయవిక్రయాలు జరిపారని తప్పుడు క్రయ,విక్రయాలు జరిగినందున అట్టి భూమిని తిరిగి చర్చికి అప్పగించాలని, చర్చి సభ్యులు క్రైస్తవ సోదరులు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## పల్లింకట్టు శబరిమలక్కు ఇరుముడి కట్టు శబరిమలకు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో సోమవారం ఉదయం అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో మండల కాల దీక్ష పూర్తి చేసుకొని,కఠిన నియమ నిష్ఠాలతో పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణపేట అప్పి గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని, పావన పదునెట్టంబడి ఎక్కి స్వామి వారి దివ్య దర్శనం కోసం “స్వామియే శరణం అయ్యప్ప “అనే వేద మంత్రాన్ని జపిస్తూ, బయలుదేరారు. ఈ పూజ కార్య క్రమంలో భాగంగా అన్న ప్రసాద దాత దుబ్బ నర్సిములు చేశారు.అలాగే మద్దూరు మహేష్ గురుస్వామి,ఆశీస్సులతో అయ్యప్ప గురుస్వామి,వెంకటేష్ యాదవ్ గురుస్వామి,నరేష్ గురుస్వామి తో పాటు మరో ఐదుగురు అయ్యప్ప స్వాములు మరియు ఇరవై నాలుగు మంది భక్తులు స్వామి వారి దర్శనానికి బయలు దేరారు అని గురుస్వాములు తెలిపారు.

## లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచార రిజిస్టర్లు పంపిణీ

### - గిరిజనులకు సికిల్ సెల్ రక్త పరీక్ష తప్పనిసరి - లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. నారాయణస్వామి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచారం సేకరణకు ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన రిజిస్టర్ ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా తమ పరిధిలోని గ్రామాలు, గిరిజన తండాల నివాసం వాసుల పూర్తి ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటా వెళ్లి సేకరించాలని, లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు సోమవారం నాడు గ్రామ సమాచార రిజిస్టర్లు పంపిణీ లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి నారాయణస్వామి చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన గ్రామ ఆరోగ్య రిజిస్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తిగా సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను సేకరించి నమోదు చేయవాలన్నని ఆయన వారికి సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామాలు గిరిజన తండాల్లోని ప్రతి ఒక్కరు సహకరించి పూర్తి స్థాయి సమాచారం అందించాలని కోరారు. విలేజ్ హెల్త్ రిజిస్టర్‌లో సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని అంతర్జాలంలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తామని అన్నారు.ముఖ్యంగా గ్రామాలు లట్టుపల్లి, మంగనూర్, గంగారం, గౌరారం, ఎర్రకుంట తండా, లట్టుపల్లి గిరిజన తండాలు,గౌరారం గిరిజన తండాలు,గంగారం గిరిజనతాండాలలో ప్రతి ఆశ ఇంటింటా వెళ్లి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కార్యకర్త, గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు, పెద్దలు, స్వచ్ఛంద సంస్థల వారి సహకారం అవసరమైన వారు పొందాలని సూచించారు.గిరిజన లందరికీ సికిల్ సెల్ రక్త పరీక్షలు ప్రత్యేకంగా గిరిజన తండాల్లో ప్రత్యేక శిబిరాల ద్వారా నిర్వహించాలని సూచించారు. రక్తపరీక్ష చేయించుకున్న వారికి రిజల్ట్ తెలియజేస్తూ ప్రత్యేకమైన కార్డును ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. తండాలలో సికిల్ సెల్ రక్త పరీక్షలకు గిరిజనులు సహకరించాలని కోరారు. డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి,పర్యవేక్షకులు బాలమని, శశికళ, ఆరోగ్య కార్యకర్తలు జి.నగేష్, అబ్దుల్ సలీం, టి.యాదగిరి, బొజ్జమ్మ, హెలెన్,జాకీయ బేగం, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** సోమవారం పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కాలేజీ ఆడిటోరియంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వీసీ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఎన్నో వివక్షలు ఎదుర్కొని, మహిళా అభ్యున్నతి కోసం పాటు పడిన సావిత్రిబాయి పూలేనిప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని రాజకీయ, వ్యాపార, విద్య, ఉపాధి రంగాలలో రాణించాలని అన్నారు. మహిళలను పురుషులతో సమానంగా చూడాలని, మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ ,మహిళా విద్యా సమాజానికి వెలుగులు నింపుతుందని అన్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబా యి పూలే మహిళలకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. ముఖ్య వక్త డా సుభాషిణి మాట్లాడుతూ ,భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకున్న సావిత్రి బాయి పూలే తదనంతర కాలంలో ఎంతో మంది మహిళల్ని విద్యావంతుల్ని చేశార న్నారు. రిసోర్స్ పర్సన్ డా భూమయ్య మాట్లాడుతూ ,బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి సాం ఘిక దురాచాలను ఎదిరించి ఎంతో మంది మహిళల్ని కాపాడారన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులను వీసీ ,రిజిస్ట్రార్ శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డా ప్రవీణ ,ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ డా కుమార స్వామి ,ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ ,వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య ,వివిధ విభాగాల అధిపతులు డా సంధ్యారాణి ,డా ప్రభాకర్ రెడ్డి ,డా డా పుష్ప లత ,డా నాగసుధ ,అధ్యాపకులు రామ్మోహన్ , డా రవికాంత్ బోధనేతర సంఘం అధ్యక్షులు రామ్మోహన్ ,ఆర్గనైసింగ్ సెక్రటరి లు డా అర్జున్ కుమార్ , డా గాలేన్న, డా జ్ఞానేశ్వర్ డా రవికుమార్, డా రాఘవేంద్ర ,డా చిన్నాదేవి ,డా ఈశ్వర్ గ,బీసీ సంఘాల నాయకులు వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో పూలే,అంబేద్కర్ వాలీబాల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంటుకు నిన్న సోమవారం ముఖ్య అతిథిగా మాజీమంత్రి లక్ష్మారెడ్డి హాజరై ముందుగా పూలే,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను క్రీడల పట్ల ప్రోత్సహించలని,గ్రామీణ ప్రాంతంలో క్రీడల్లో ప్రతిభాగాల క్రీడాకారులు ఉంటారని వారిని వెలికి తీసే బాధ్యత గ్రామ పెద్దలదే అని అన్నారు.పూలే అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు రాజకీయాలకతీతంగా ప్రతి సంవత్సరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని,గ్రామాలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేసుకోవాలని,ఎన్నికల తరువాత గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాలని,ఈకార్యక్రమానికి ప్రారంభించడానికి నిర్వాహకులు నన్ను ఆహ్వానించినందున నిర్వాహన కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు, ఆర్గనైజర్స్ విస్లావత్ చందర్ నాయక్,మహమ్మద్ ఖాజా మైనోద్దిన్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహరాజు, మాజీ ఎంపీపీ అనంతయ్య,మాజీ సర్పంచ్ సౌజన్య రఘుగుప్త,నాయకులు ప్రతాప్, నాగిరెడ్డి, యాదయ్య,తాహేర్,బాల్ రెడ్డి,మధన్ కుమార్, జైపాల్ రెడ్డి,రుద్రారం రవి,డీలర్ నారాయణ, ఆర్గనైజర్స్ రమేష్, కృష్ణ గౌడ్, జంగయ్య, జగన్, నిరంజన్,రమేష్ గౌడ్,గౌరయ్య,శేఖర్,రాజు,లంబ కొమురయ్య, కావలి ఆంజనేయులు,గ్రామస్తులు గోపాల్ గౌడ్, సత్యనారాయణ గౌడ్,రఘు గౌడ్,సేవ్య నాయక్, రామ్మోహన్ రెడ్డి,బాల కిష్టయ్య, ఎల్.ఎన్.స్వామి,రాములు, లింబ్యానాయక్, రత్నబాబు నాయక్, మార్కండేయ, అజయ్, నరేష్,జగన్మోహన్,ఫిజికల్ డైరెక్టర్స్ సత్యనారాయణ రెడ్డి, పాష, మల్లేష్, రాము, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి.. -మున్సిపల్ కార్మికుల ధర్నా



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని , పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం రోజు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ జరిగిన ధర్నాలో కార్మికుల ఉద్దేశించి వారు ప్రసంగించారు . సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంలో ఉంచి వారిని పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడికి గురి చేయడం సరైనది కాదని విమర్శించారు. గత ప్రభుత్వము పి ఆర్ సి లో మినిమం బేసిక్ పేను చెల్లించే విధానాన్ని అమలు చేయకుండా జీవో నెంబర్ 60 తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు . తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు కె సాయిలు, జాకీర్ హుస్సేన్, కర్రెం కృష్ణ మట్లాడారు పనిచేసే సమయంలో కార్మికులకు ఎలాంటి రక్షణ కవచాలు ఇవ్వకపోవడం వలన ప్రమాదాల బారిన పడుతున్నారని పారిశుద్ధ కార్మికులు అనారోగ్య పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద బారిన పడి చనిపోతున్న కార్మికుల కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం అందడంలేదని కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవడం లేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వాలు పెడచెవిల పెడుతున్నాయని, శాశ్వతమైన పనులకు శాశ్వత కార్మికులనే నియమించాలన్న రాజ్యాంగం మూల సూత్రాలను కూడా ప్రభుత్వాలు పాటించడం లేదని విమర్శించారు. కార్మికులకు రెయిన్ కోర్టు,చలికి స్వెటర్స్ తదితర రక్షణ కవచాలు ఏవి కూడా ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరణిస్తే అంత్యక్రియలు ఖర్చులు 30 వేల రూపాయలు ఇవ్వాలని మరణించిన కార్మికుడు కుటుంబంలో బేషరతుగా మున్సిపాలిటీలో అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం అమలు చేయాలని కోరారు . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అనంతరం వివిధ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడారు మున్సిపల్ కార్మికుల న్యాయమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ధర్నా శిబిరానికి దగ్గరికి వచ్చిన తాసిల్దార్ అమరేంద్ర కృష్ణకు అందజేశారు. ఈ ధర్నాలో, నారాయణపేట మున్సిపాలిటీ యూనియన్ నాయకులు గణేష్ అశోక్,మక్తల్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు జీ కురుమూర్తి, కె అనిత గిరి, మారెప్ప తదితరులతోపాటు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు నారాయణపేట మక్తల్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు శివకుమార్

### - కరస్పాండెంట్, మండల ప్రజల అభినందన



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం శివకుమార్ ఆదివారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 05 కిలోమీటర్ల నడక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని, మరియు హ్యామర్ త్రోలో రజత పథకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పథకాన్ని సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం శివ కుమార్ ని కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, మండల ప్రజలు, అధికారులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే కార్తీక్ కుమార్, ఉపాధ్యాయులు ఎండి పాష, కిషోర్ మహారాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ హై టెన్షన్ లైన్‌తో తీవ్ర ఇబ్బందులు

### - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జాలుగడ్డ గ్రామ పంచాయతీ ప్రజలు
### - గ్రామంలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మాజీ సర్పంచ్ రాములు నాయక్ కలెక్టర్‌కు వినతి



**బాలానగర్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వరకు తీసుకెళ్లే హై టెన్షన్ విద్యుత్ లైన్ వల్ల తమ గిరిజన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ సర్పంచ్ రాము నాయక్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఇదే విషయంపై , ఆయా తండాల గిరిజనులతో కలిసి తమ విన్నపాన్ని మన్నించి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి లిఖితపూర్వకంగా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. నేరళ్లపల్లి గ్రామపంచాయతీలో మొత్తం ఆరు తండాలు ఉన్నాయని, హై టెన్షన్ విద్యుత్ వల్ల ఏర్పడే రేడియేషన్ తో ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా తాండ ప్రజల నుంచి సుమారు 400 మీటర్ల దూరం నుండి ఈ లైన్ వేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ రాముల నాయక్ తో పాటు ఆయా తాండాల ప్రజలు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్సీ అభ్యర్థులకు సర్వీస్ పుస్తకాలు వితరణ



**రేవల్లి మేజర్ న్యూస్:** నూతన డీఎస్సీ అభ్యర్థుల కు స్వర్గీయ రామ్మూర్తి జిహెచ్ఎం జ్ఞాపకార్థం అయన కుమారుడు రాజశేఖర్ వితరణ చేసిన సర్వీస్ బుక్కులను రేవల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రసాద్ చేతుల మీదుగా సోమవారం అందజేయడం జరిగినది. రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సర్వీస్ పుస్తకల వల్ల నూతన డీఎస్సీ అభ్యర్థులకు అభివృద్ధికి ఎంతో కొంత సహాయ పడుతయని, వారు వాటిని సక్రమంగా ఉపయోగించి ముందు కెళ్లాలి అని అన్నారు.అనంతరం నూతన సంవత్సర క్యాలెండరు ను మండల విద్యాధికారి బాల్ రెడ్డి విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యూ టీ ఎస్ మండల అధ్యక్షులు గోపాల్,ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఉపాధ్యాయులు సతీష్, రాము శివకుమార్,కృష్ణ, దేవుజా లక్ష్మయ్య, ప్రయాంక,శిరీష,శ్రీలేఖ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాజమూర్ గ్రామానికి చెందిన హరిజన్ హనుమాన్‌ను పరామర్శించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన హరిజన్ హనుమమ్మ అనారోగ్య కారణంగా మహబూబ్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా హనుమమ్మ గారిని పరామర్శించిన జికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.కోన రాజశేఖర్. వారి ఆరోగ్యం పై పూర్తి వివరణ అడిగి తెలుసుకుని డాక్టర్ గారి దగ్గర హనుమమ్మ త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## జిల్లాలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ నల్లమల అడవి ప్రాంతంలోని మల్లేశ్వరం, అమరగిరి ఐలాండ్ లను టూరిజం లాంచ్ లో ప్రయాణించి పర్యటక ప్రదేశాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కొల్లాపూర్ ప్రాంతంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో సుందరమైన పర్యాటక ప్రదేశాలను గుర్తించేందుకు టూరిజం శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. %ా% నాగర్ కర్నూలు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న పలు పర్యాటక ప్రదేశాలను ,పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి గతంలో మంత్రుల బృందం పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. పర్యావరణం పట్ల ప్రజలకు అవగాహనతో పాటు, ఆహ్లాదాన్ని ఇవ్వడానికి అటవీ ప్రాంతాలతో టూరిజం ఏకో పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నల్లమల్ల అడవి ప్రాంతం, కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్, మరియు మల్లేశ్వరం, అమరగిరి ఐలాండ్ ప్రదేశాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను కలెక్టర్ పరిశీలించారు. మల్లేశ్వరం ఐలాండ్ కూడా ఒక ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా గుర్తించబడింది. ఈ ఐలాండ్ ప్రదేశం పర్యాటకుల కోసం సందర్శనీయమైన ప్రదేశంగా ఉండటం తో, ఇక్కడ మరింత పర్యాటక సేవలు మరియు అభివృద్ధి చేసే దిశలో ప్రణాళికలు ఉన్నాయి. ఐలాండ్ పరిసర ప్రాంతాలలో పర్యాటక భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రదేశంలో ఉండే అత్యవసర సేవలు మరియు సౌకర్యాలను సవరించాలనీ కలెక్టర్ సూచించారు.పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారి చొరవతో నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు సందర్శనీయ స్థలాలను కూడా పర్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పర్యాటక ప్రదేశాల అభివృద్ధిలో అనేక అవకాశాలు ఉన్నాయి. అవి అడవి ప్రాంతాలు, శక్తి క్షేత్రాలు, జలక్రీడలు, సాహస చర్యలు, ఆహార పర్యాటకం వంటి విభాగాలను ఒకచోట కేంద్రీకరించడం ద్వారా మరింత ఆకర్షణీయంగా మారవచ్చు అన్నారు .జిల్లాలో పర్యాటక అభివృద్ధితో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు పర్యాటక ప్రదేశాల్లో ఉన్న ప్రజల జీవనస్థితిగతులు కూడా ఆర్థికంగా మెరుగుపడతాయని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ తహసీల్దార్,విష్ణు వర్ధన్ రావు,పెంట్లవెల్లి తహసిల్దార్ జయంతి %ఖీ=ా% చంద్ర శేఖర్ , టూరిజం జిల్లా అధికారి కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి.విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ వారి స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన జిల్లా న్యాయ సేవాధికారి గంటా కవితా దేవి




**ధరూరు మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యతిథిగా జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత హాజరై వారి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గద్వాల తాలూకాలో మొట్టమొదటి సారి హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఇంత పెద్ద మొత్తంలో మెటీరియల్ ను తయారు చేసి తాలూకాలోని అన్ని ఉన్నత పాఠశాలలోన 3000 మంది 10వ తరగతి గ్రామీణ విద్యార్థులకు పంపిణి చేయడం చాల గర్వించ దగిన విషయం అని తెలియజేస్తూ ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. అదేవిదంగా విద్యార్థులందురు కూడా ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని క్రమశిక్షణ ,పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా చదివి మార్చిలో జరుగబోయో పరీక్షలను వ్రాసి 10/10 మార్కులు సాదించి మీ తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశ్వీరదించినారు. అలాగే ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నాసింహా రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మావంతు సహాయం చేసి తాలూకాను విద్యలో ముందుంచాలనే ఉదేశ్యంతో విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకోవడానికి ఈ మెటీరియల్ ను తయారు చేసి పంపిణి చేయడం జరుగుతుంది అని ఈ మెటీరియల్ పంపిణి కార్యక్రమునకు సహకరించిన విద్యాశాఖ వారికి మరియు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. మరియు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ మార్చి 20 వ తారీకు నుండి 10 వ తరగతి పరీక్షలు మొదలవుతున్నాయి కాబట్టి హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ వారు తయారు చేసి పిల్లలకు ఈ సమయంలో స్టడీ మెటీరియల్ అందజేయడం చాలా ఉపయోగపడుతుందని తెలుపుతూ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యకమంలో జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత, ఎంఈఓ రవీంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్ ఫయర్ ప్రోగ్రాంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మాంటిస్సోరి విద్యార్థిని

### - ఎమ్మెల్యే, డీఈఓ, చేతుల మీదుగా బహుమతి అందుకున్న విద్యార్థిని





**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూరు మాంటిస్సోరి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అక్కలి సాయి అహల్య, జనవరి 4, 5 తేదీల్లో గద్వాల జిల్లాలో నిర్వహించిన 14వ జిల్లా స్థాయి ఇన్ ఫయర్ ప్రోగ్రామ్ లో తన ప్రతిభను చాటుకొని ప్రథమ బహుమతి గెలుచుకుంది. మల్టిపర్పస్ పర్క్ లేషన్ ట్యాంక్ ప్రాజెక్టు ప్రజెంటేషన్ లో అద్భుతమైన ప్రదర్శన చేసి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయి ఎంపికైంది. ఈ విజయాన్ని పురస్కరించుకొని గద్వాల జిల్లా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ , జిల్లా డీఈఓ శ్రీ ఎం.డి. గని చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకోవడం గర్వకారణం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి , పాఠశాల డైరెక్టర్ శ్రీ కె.ఎన్.వి. రవి ప్రకాశ్ , జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ మురళీకృష్ణ మోహన్ , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ దామోదర్ రాజ్ గారు, విద్యార్థిని అక్కలి సాయి అహల్యకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇక జనవరి 7, 8, 9 తేదీల్లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి ఇన్ ఫయర్ ప్రోగ్రామ్ లో పాల్గొననున్న సాయి అహల్య, మరింత విజయాలను అందుకోవాలని ఆశిస్తూ, పాఠశాల పదవ తరగతి ఇన్-చార్జ్ సత్తార్ వలి అభిప్రాయపడ్డారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య





**మక్తల్ మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు.పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి .కొండయ్య హాజరై కొత్తగా ఎన్నికైన బూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు పార్టీ పరంగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని సంవత్సరం గడుస్తున్న 6 గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను ,రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, జిల్లా నాయకులు సుకన్య శేఖర్, బిజెపి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్, కురువలింగం , మాజీ వార్డు సభ్యులు బుగ్గప్ప, సత్యనారాయణ, రాజశేఖర్ బీజేవైఎం మండల అధ్యక్షులు నరసింహ, నాగరాజు గౌడ్, రాకేష్ ,బ్యాటరీ రాజు,రాజా గౌడ్ ఆంజనేయులు , కృష్ణ,అశోక్ ,రాము, కథలప్ప, నాగరాజ్, శ్రీనివాసులు , తాయప్ప, చెన్నప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని కొత్త కుంటపల్లి, మగ్దూంపూర్, సూరాపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల వారిగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి శుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, రాగి జావను నిర్దేశించిన రోజులలో విద్యార్థులకు అందించాలని సూచించారు.ఎపిపిఎఆర్ ఐడీ ను ప్రతి విద్యార్థికి జనరేట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని కౌకుంట్ల మండలలో చదువుకున్నా జడ్పీహెచ్ఎస్ 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. నిర్వహించారు. 6.నుంచి.10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు 18 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకొని ఒకరికొకరు యోగాక్షేమాలు తెలుసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 18 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హోదను మరచి రారా, పోరా, అంటూ పగలంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేతుర, రామాచారి, ఎండి. వాహీద్, వెంకటేశ్వర్లు, నరసింహులు, బాలలింగం, నాగేశ్వర్, ముస్తఫా, ఖలీద్, గోపాల్, బాలరాజ్ , రాంగోపాల్, మరియు పూర్వ విద్యార్థుల మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధి లోని యన్మన్ గండ్ల గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న, శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహా రాజ్‌దేవాలయం, బంజారా కళ్యాణమండపం కొరకు నిన్న సోమవారం సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ వడ్త్యావత్ నీల్య నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్,లంబాడాకుల పోరాట సమితి మండల అధ్యక్షులు సంతోష్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్,మాజీ సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజు నాయక్,మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్,సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ చదరంగం పోటీలకు క్రీడాకారులు



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 8 నుండి 11వ తేదీ వరకు చెన్నైలోని విల్ టి విశ్వవిద్యాలయంలో జరిగే ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపించి పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయ పుష్పల జట్టు సోమవారం బయలుదేరారు. పాలమూరు విశ్వవిద్యాలయ వైశ్యశాస్త్ర ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ క్రీడాకారులను ట్రాక్ సూట్స్ అందజేశారు. సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని క్రీడాకారులను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ య వ్యాయామ ఉపాధ్యాయుడు వై శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సింగోటం బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

### - 14 నుంచి 21 వరకు లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు - ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ ముందుగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోగా వేద పండితులు ఆశీర్వాదములను అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈనెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు సింగోటంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తో కలిపి అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో, జిల్లా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుగంగా వ్యవహరించాలని ఏమాత్రం లోటుపాట్లు, పొరపాట్లు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.జాతరకు తరలి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆదనపు కలెక్టర్ దేవ సహాయం,%ఎజూశీ% రామ్ మోహన్ రావు, ఆర్డీవో బన్సిలాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు - ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందజేస్తున్నామని సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. సోమవారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి 2024 ఏడాది వార్షిక నివేదిక వివరాలు తెలిపారు. మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని, నూతన భవనంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు. 5లక్షల మందికి పైగా ఓపిసేవలం దించామని, కలెక్షన్ 24 వేల మంది పైగా పాత ఓపి సేవలందించామన్నారు. రోజువారీగా 1700 మంది పైగా ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. 8,154 డెలివరీలు చేశామని పేర్కొన్నారు. 74 వేల పైగా మేజర్ ఆపరేషన్లు, 34 వేల వరకు మైనర్ ఆపరేషన్లు చేశామన్నారు. సుమారు 7 లక్షల పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేశామని, 37 వేల స్కానింగ్లు 9500 ఎక్స్రేలు చేశామన్నారు. గత ఏడాది కన్నా ఐదు శాతం అధికంగా రోగులకు సేవలు అందించామని చెప్పారు. గైనిక్ సంబంధిత కేసులు అధికంగా వస్తున్నాయని, అత్యవసర వసతులు దృష్టిలో ఉంచుకొని కొంతమందిని ఉస్మానియా గాంధీకి పంపించామన్నారు. ఆరోగ్యశ్రీ సేవల్లో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనే నాణ్యమైన సేవలు అందిస్తున్నామని ప్రజలందరూ జనరల్ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. అన్నిరకాల హెచ్ఓడీలు, వైద్యులు ఇతర సిబ్బంది సమన్వయం, సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందించగలిగామని భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో సేవలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్. సునీల్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ జరీనా,దుర్గ, అన్ని విభాగాల వైద్యాధికారులు సురేష్,అమరావతి, హనుమత్ ప్రసాద్, రమేష్, మాధవి, రమాదేవి, జ్యోతి, కిరణ్మయి, లక్ష్మీ పద్మ ప్రియ, ఆశాజ్యోతి, శ్రీకాంత్, విజయ శేఖర్,అనిల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చండీ హోమంలో పాల్గొన్న (దుష్యంత్ రెడ్డి)



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో విలసిల్లిన"అమ్మల గన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ"గా పేరుగాంచిన పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు(జాతర)లో భాగంగా నిన్న సోమవారం 4వ, రోజున"రాజరాజేశ్వరి దేవిగా మైసమ్మ తల్లి భక్తులకు దర్శనం ఇచ్చారు"నిన్న సోమవారం ఆలయంలో రిత్విక్ వర్ణం,మండల దేవతాహ్వానం,పుణ్యహావాచనం,అగ్నిస్థాపన,చండీ హోమం,పూర్ణాహుతి నిర్వహించారు. మార్కండేయ పురాణం ప్రకారం చండీ మహత్మ్యాన్ని వివరిస్తుంది.చండీ సప్తశతి 3చరిత్రలుగా, 13అధ్యాయాలుగా, 700మంత్రాలు ఉంటాయని ప్రతీతి,చండీ హోమం చేయడం వలన,ఆప్రాంతంలో దుర్భిక్షం ఉండదని,ప్రజలకు దుఃఖం ఉండదని, ఆప్రాంతంలో అకాల మరణాలు ఉండవని,లోక కల్యాణం, సర్వజనుల శ్రేయస్సు, శత్రు బాధలు ఉండవని,ఆప్రాంతం సుభిక్షంగా పాడి పంటలతో పరిఢవిల్లుతుందని,ప్రజల ప్రగాఢ విశ్వాసం. నిన్న మైసమ్మ వారి సన్నిధిలో నిర్వహించిన చండీ హోమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,ఆలయ ఈఓ మదనేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కామారం నవాజ్ రెడ్డి,నిల్యా నాయక్,గురుకుంటా రవీందర్ రెడ్డి,తెలంగాణ మత్స్యశాఖ సెక్రటరీ కోట్ల రాజేష్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి,మండల యువత అధ్యక్షులు నీలకంఠ,బంక వెంకటయ్య, మరికంటి నరసింహులు,కొల్లి నరసింహులు,శిర్ప సత్యం,పోమాల నరేష్, ఎరుకలి రాము, సంతోష్ నాయక్,కిషన్ గూడా గోపాల్ కాంగ్రెస్ పార్టీ కాకర్ల పహాడ్ గ్రామ అధ్యక్షులు వీరాంజనేయులు, మైసమ్మ ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు పాశం రామస్వామి, రవీందర్, బాలకృష్ణ, రమాదేవి, ఆంజనేయులు, శాంతయ్య, మల్లేష్, మేగ్యానాయక్, ఆలయ పురోహితులు,గ్రామ పెద్దలు బక్క బాలయ్య, నారాయణరెడ్డి నరేందర్, నరసింహులు,కాకర్ల పహాడ్ గ్రామనాయకులు, మహిళలు, ప్రజలు, తదితరులు చండీ హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జాతీయస్థాయి మహిళా క్రీడలకు 8 మంది బాలికలు ఎంపిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 5న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ బాలికల, మహిళా క్రీడల్లో సగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి సౌత్ జోన్ జాతీయస్థాయి మహిళ క్రీడా ఎంపికలకు 8 మంది బాలికలు వైష్ణవి ,నవ్య శ్రీ, మేఘ వర్ష, అరుణ , రేణుక,తేజస్విని భవిత ,ఐశ్వర్య, అలాగే రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలకు నందిని, లాస్య, చందన ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. వీరందరూ ఈ నెల 7 నుండి 8 వరకు షూటింగ్ బాల్ క్రీడాకారులు హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో జరుగు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని, అలాగే సైక్లింగ్ క్రీడాకారిణులు హైదరాబాద్ కీసరలో జరుగు రాష్ట్ర స్థాయి సైకలింగ్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. వీరందరూ ఎంపిక కావడానికి ఉచితంగా క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడానికి కృషిచేసిన కోచ్ బి. గోపాలమును రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలికలను, పిఈటీ శ్రీలతను ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థి విజయోత్సవ సభను విజయవంతం చేయండి



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో జనవరి 8న నిర్వహించే విద్యార్థి విజయోత్సవ సభను జయప్రదం చేయాలని పి యు జెఎసి చైర్మన్ బత్తిని రాము సోమవారం విద్యార్థులకు పిలుపునిచ్చారు .పాలమూరు యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,ఎన్నో సంవత్సరాలుగా పాలమూరు జిల్లా విద్యారంగంలో వెనుకబాటు ఉందని దానిని అధిగమించే దానికోసం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని కానీ ప్రొఫెషనల్ కోర్సులను ప్రవేశపెట్టాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని దానిని గుర్తించిన ప్రభుత్వం లా కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమని అన్నారు.ఇది అంతా విద్యార్థుల విజయంగా భావిస్తూ విద్యార్థి విజయోత్సవ సభను ఈనెల 8వ తేదీన యూనివర్సిటీ వేదికగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి ,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,ఇతర అధికారులు హాజరవుతారని అన్నారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పి యు అధ్యక్షుడు వంశీ కుమార్ ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ ,పి యు అధ్యక్షుడు మీసాల గణేష్ ,మాదిగ ఎస్ఎఫ్ఐ పియు నాయకులు నరేందర్ ,అంజి ,శివ ,నరేష్ ,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి - రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలి - సిపిఎం డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ప్రతి సంవత్సరం ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాలి సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఆధ్వర్యంలో రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాలని అచ్చంపేట తాసిల్దార్ చంద్రశేఖర్ కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ముందు రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని వాళ్ల ఎన్నికల ముందు వాగ్దానం చేశారని, ఎన్నికలు అయిపోయి సంవత్సరము అయిన తర్వాత రెండు రోజుల క్రితం జరిగిన వారి క్యాబినెట్ మీటింగ్ లో రైతులకు ఎకరానికి 12000 ఇస్తామని చెప్పడం రైతులను ముమ్మాటికి మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, బి రాములు, గౌరయ్య, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం




**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు, రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం ఎంతవరకు సమంజసం అని రామలింగం అన్నారు. రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇవ్వాలని,రూ.12 వేలు ఇస్తా మని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. మిగిలిన రైతులకు రావల్సిన రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా తేల్చకుండానే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రూ.15 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్.యస్ పార్టీ యువత అక్షయ్ మహేష్ గౌడ్ గణేష్ రాజేష్ రెడ్డి ఉన్నారు.

### ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ అకస్మాత్తుగా గుండె పోటుతో మృ్తి.





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జైలు కి వెళ్లి, ఖైదీ ని కోర్టులో హాజరు పరచి, తిరిగి ఆ ఖైదీని జైలు కు అప్పగించి, బయటకు వస్తున్న తరుణంలో 3274 పీసీ నెంబర్ గల కానిస్టేబుల్ వెంకటేష్ (50) ఛాతీలో నొప్పి రావడంతో అకస్మాత్తుగా కింద పడిపోయాడు. పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ మిగతా సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్ళగా, చికిత్స పొందుతూ మరణించారు. ఇతను 2005 నందు టీఎస్ఎస్ పి నందు పోలీసు విధులలో జాయిన్ అయ్యి 7%ష్ట్ర% బెటాలియన్, 10%ష్ట్ర% బెటాలియన్ నందు విధులు నిర్వహించి, 2020 నందు ఏ ఆర్ కి కన్వర్షన్ నందు విధులులో చేరాడు, ఇతని స్వగ్రామం మండలం చిన్న చింత కుంట, జిల్లా ఎస్పీ జానకి సంతాపం...విధుల్లో అకస్మాత్తుగా మరణించిన కానిస్టేబుల్ వెంకటేష్ మృతికి జిల్లా ఎస్పీ జానకి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఆమె ప్రకటించారు.

### ఐజ మండలం లో మాదిగ కళా మండలి నూతన కమిటీల ఎన్నిక



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మాదిగ కళా మండలి నూతన కమిటీల ఎన్నిక చేయడం జరిగింది అందులో భాగంగా ఈ రోజు అయిజ మండల కమిటీని ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన అయిజ నూతన కమిటీ ఎన్నిక చరణ్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష దప్పులు, వేల గొంతులు మండే గుండె చప్పుడు మహా భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలి. త్వరలో లక్ష దప్పుల, వేల గొంతులు కళాకారుల రథయాత్ర ప్రారంభం ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకాల బీమ్మన్న, డ్యాం వెంకటన్న ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ అయిజ రాజు మాదిగ, అడ్డాకుల మోషన్న మాదిగ, జాగ్జీవన్ మాదిగ, నాగరాజు మాదిగ, హనుమంత్ మాదిగ ,షూటింగ్ ఆంజనేయులు మాదిగ, అభిరామ్ మాదిగ, బుడుకల వెంకటేష్, ప్రభుదాస్ మాదిగ, చంటన్న మాదిగ, మహేష్ మాదిగ, సుందర్ రాజు మాదిగ, ఆనంద%శీ% మాదిగ, రాజరత్నం మాదిగ, బీమ్మన్న మాదిగ, దేవదాస్ మాదిగ, పక్కిరన్న మాదిగ, జకరయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.!! -జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఈ నెల చివరి వరకు నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఈ నెల రోజులపాటు జిల్లా పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదేశాలి ఇవ్వడం జరిగింది. కావున జిల్లా పరిధిలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరం అని హెల్మెట్ ధరించడం తప్పనిసరి కాకుండా మీ భద్రతకు అవసరమని గుర్తించాలని ఎస్పీ తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రోడ్డు భద్రతా నియమాలకు విరుద్ధమని అందుకు జరిమానా విధించడం కూడా జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ భారంగా కాకుండా భద్రత కొరకు ధరించాలని తెలిపారు. త్వరలో నారాయణపేట జిల్లా పరిధిలో ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగంపై స్పెషల్ డ్రైవ్స్ ( ప్రత్యేక తనిఖీలు) నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దాం : మాజీ శాసనసభ్యులు చతిస్గడ్ ఏఐసీసీ ఇన్చార్జి సంపత్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని అల్లంపూర్ను అన్ని విధాల ముందుకు తీసుకువెళ్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి దిశగా తీసుకువెళ్దామని అలంపూర్ మాజీ శాసనసభ్యులు చతిస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు . సోమవారం రోజు హైదరాబాద్ లోని అయిన నివాసంలో అలంపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి ముందుగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాలలో ఉన్న గ్రామాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేసుకునే దిశగా ప్రణాళికలతో ముందుకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ కార్యకర్తల కృషితో రాష్ట్ర ప్రభుత్వ అండదండలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా సంపత్ కుమార్ అన్నారు . నియోజకవర్గంలోనున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అండ దండాలు ఉంటాయని ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన ముందుండి కార్యకర్త సమస్యలను పరిష్కరించడానికి నేను ముందు ఉంటానని సంపత్ కుమార్ అన్నారు . వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే విధంగా అందరూ కృషి చేయాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకునే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు . అనంతరం రాష్ట్ర టెలికం అడ్వైజర్ సలహా కమిటీ మెంబర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో అలంపూర్ ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ కి మరియు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ ఎస్ దీపక్ ప్రజ్ఞ కి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, దేవాలయ కమిటీ మెంబెర్ జగదీశ్వర్ గౌడు , కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్ మరియు నారాయణపురం పల్లి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనిషి జీవితం ఎంతో విలువైంది, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా రవాణా అధికారి బి మానస







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులందరి చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసం గా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐ డి ఓ సి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతకు పిఏసిఎస్ ను మంజూరు చేయాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింత రైతులు, ప్రజలు జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లకు, పిఏసిఎస్ జిల్లా అధికారి ప్రసాద్ రావు లకు వినతిపత్రం ను సమర్పించినట్లు మాజీ ఎంపిటిసి తిరుమలేష్, విశ్రాంత ఉద్యోగులు ఏ. శ్రీనివాసులు తెలిపారు. అమరచింత మండలంలో 40 వేల జనాభా కలిగి ఉన్నారని, అలాగే రైతులు 10 వేల మంది దాకా జీవిస్తున్నారని వారు తెలిపారు. మండలం మొత్తంలో 17 వేల ఎకరాలలో రైతులు వ్యవసాయ భూమిని సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులకు మండలంలో పిఏసిఎస్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. ఆత్మకూర్, అమరచింత మండలం కలిపి ఒకే ఒక పిఏసిఎస్ ఉండడం ద్వారా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆందోళన చెందారు. మండలానికి మూడు పిఏసిఎస్అను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అమరచింత మండలంలో 14 గ్రామాలు, ఒక మున్సిపాలిటీ ఉండడం ద్వారా రైతులకు ఉపయోగకరమైన పిఏసిఎస్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి అమరచింత మండలానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘమును మంజూరు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు హరీష్ నాయక్, రాకేష్ గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లీజ్ మా పొట్ట కొట్టకండి.. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నాం...



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** రేక్కడితే గాని డొక్కాడని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాం.. లక్షల రూపాయల అప్పులు చేసి లారీలు కొని వాటికి నెల నెల ఈఎంఐలు కట్టలేక పెళ్ళాం పిల్లలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నాం.. దయచేసి మా పొట్ట కొట్టకండి అంటూ వనపర్తి జిల్లా లారీ యజమానులు మరియు డ్రైవర్ల అసోసియేషన్ సంఘం సభ్యులు రైస్ మిల్లర్లు. మరియు డిగాడిగేటర్స్ యజమానులను కోరారు.. వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ డిగార్డియేటర్స్ యజమాని ఒకరు. కొందరు రైస్ మిల్లర్ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర కు చెందిన లారీలకు కిరాయిలు ఇస్తూ.. లోకల్ గా లారీలే జీవనాధారంగా బతుకుతున్న తమను తీవ్రంగా నష్టాలకు గురి చేస్తూ వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం చిట్యాల సమీపంలోని లారీ అసోసియేషన్ సభ్యులు తమ లారీలను రోడ్డుకు అడ్డంగా ఉంచి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అక్కడి రైసుమిల్లర్ లు డిగాడియేటర్ల యజమానులు లోకల్ లారీలకు కిరాయిలు ఇస్తూ లారీల యజమానులు డ్రైవర్ల కు ఉపాధి లభించే విధంగా సహకరిస్తున్నారని వారు తెలిపారు.. వనపర్తి మార్కెట్ యార్డులో మీటింగ్ కొనసాగుతున్నగా తమపై ఓ డిగాడీగేటర్ యజమాని తమపై దాడి చేసేందుకు ప్రయత్నించారని వారు ఆరోపించారు.. వనపర్తి ఎమ్మెల్యే అధికారులు సహకరించి లోకల్ లారీల కు కిరాయిలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇప్పించాలని దాంతో నైనా తమకు కొద్దిగా గొప్ప ఉపాధి దొరుకుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వనపర్తి జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు పి చిన్న భీమయ్య. సలీం అక్బర్ అఖిల్ సజ్జు అన్వర్ ముజ్జు, శ్రీరాములు శ్రీనివాసులు తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన రామ్ కోటి, అదేవిధంగా వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన గణేష్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పార్థివ దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు, ఇరువురి కుటుంబాలకు 5వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందజేశారు, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పార్థివదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీను, ఎజాస్, చందన శ్రీధర్ రెడ్డి, రవీందర్, నాయకులు సంతు యాదవ్, రమ కాంత్ రెడ్డి, శేఖర్, సైదులు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆశాదిప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ఆలేటి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి లక్ష్మారెడ్డి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఆయన వెంట పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో మేకలు మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** విద్యుత్ ఘాతానికి గురై మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జంగం నాగయ్య అనే మేకల కాపరి తన మేకలను తీసుకొని లేపడానికి వెళ్లిన క్రమంలో అదే గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనే రైతు పొలంలో ఇనుప విద్యుత్ స్తంభం ఉండడంతో మేకలు విద్యుత్ స్తంభానికి తగలడంతో కరెంటు సరఫరాయి రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు వీటి విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని రైతు జంగం నాగయ్య లబోదిబ్బుమంటూ వాపోయారు మేకలే జీవనాధారంగా జీవిస్తున్న తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## చోరి కేసులో ఇద్దరు వ్యక్తులు రిమాండ్




**లింగాల,మేజర్ న్యూస్:** చోరి కేసులో ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4వ తేదీన లింగాల మండల కేంద్రానికి చెందిన బళ్లారి అజయ్, నల్లగొండ తరుణ్(కర్ణ) అనే యువకులు లింగాల యందు మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఓ మీ సేవా కేంద్రం వద్ద ప్రధాన రహదారిపై నిలబడి ఉన్న వ్యక్తి చొక్కా జేబులో నుంచి దౌర్జన్యంగా డబ్బులు దొంగిలించారు. అక్కడి నుంచి బస్టాండ్ సమీపంలోని భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద మరోక వ్యక్తి అంగి జేబులో నుంచి మొబైల్ ఫోన్ దొంగిలించారు. దొంగిలించిన మొబైల్ ఫోన్ రికవరీ చేసి ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి సోమవారం అచ్చంపేట ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచినట్లు తెలిపారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు వారిద్దరిని 14 రోజులపాటు మహబూబ్ నగర్ జైలుకు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బీటీ రోడ్డు నిర్మించాలని బిజెపి నాయకుల వినతి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సోమవారం మండల బిజెపి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా. మండల తహ సిల్దార్ కార్యాలయంలో మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్. కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వివిధ పనులపై నిత్యం వెల్దండకు. వెళ్లాలంటే వాహనదారులకు బాటసారిలకు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. బిజెపి నాయకులు. ప్రేమ్ కుమార్. గణేష్. శంకర్. సుభాష్. శ్రీశైలం. తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నాయక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జరుపులావత్ ప్రేమ్ నాయక్ విజయం సాధించిన సందర్భంగా సోమవారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ప్రాంతవాసి ప్రేమ్ నాయక్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘానికి ప్రధాన కార్యదర్శి కావడం గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## అమ్మాయిలపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిలభారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య సమితి సభ్యురాలు సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అమ్మాయిలపై అఘైత్యాలు జరుగుతా ఉన్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత సమీక్ష నిర్వహించాలని, పాలమూరు జిల్లాలో రోజురోజుకీ మహిళలకు విద్యార్థులకు రక్షణ కరువవుతుందన్నారు. జిల్లాలలో జూనియర్ కళాశాల నుండి మొదలుకుంటే యూనివర్సిటీ వరకు మహిళా విద్యార్థులపై రోజురోజుకీ దాడులు జరుగుతున్నాయి. పాలిటెక్నిక్ కళాశాలలో సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇలాంటి సంఘటనలు జిల్లా వ్యాప్తంగా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ చర్యలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్, మహేష్, జై శ్రీ, అనుదీప్, జయంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన అడ్డాకుల మండల పార్టీ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సర్జరీ చికిత్స తీసుకొని అడ్డాకులలో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాబు ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, మండల మాజి కో ఆప్షన్ ఖాజా గోరి, జడ్పీ మాజీ కోఆప్షన్ పొన్నకల్ మహిముద్, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, రమేష్ గౌడ్, ఎలుసరి బాలరాజు, మహేష్ యాదవ్, కదిరె శ్రీనివాస్ యాదవ్, జహంగీర్ ఘోరి తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జన్మదిన వేడుకకు హాజరైన యూత్ కాంగ్రెస్ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ధరూర్ మండల వైస్ ప్రెసిడెంట్ పరశురాముడు కుమార్తె జన్మదిన కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారి నీ ఆశీర్వదించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్, మల్ద కల్ మండల అధ్యక్షులు తిమ్మప్ప, గట్టు మండల అధ్యక్షులు మహబూబ్ గద్వాల మండల వైస్ ప్రెసిడెంట్ యుగంధర్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన వడ్డే శేఖర్(44) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 పంపించగా కాంగ్రెస్ నాయకులు అ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోకా రెడ్డి గంధం వంశీకృష్ణ అంకుర్ నరసింహ ముచ్చుమారి వెంకటయ్య తిరుపతి ఎరుకల శేఖర్ శ్రీనివాస్ గౌడ్ రాజు తదితరులున్నారు.

## విశ్వకర్మ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట మేజర్ న్యూస్:** అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా నూతనకార్యవర్గన్ని సోమవారం పట్టణంలోని మొనప్ప స్వామి దేవాలయం ఆవరణలో సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు వెంకటయ్య గౌరవధ్యక్షులు నాగేందర్ చారి ప్రధాన కార్యదర్శి రాజప్ప చారి ఉపాధ్యక్షులు నాగమ్మ,కోశాధికారి దత్తత్రేయ చారి సలహా సభ్యులు దేవన్న చారిలను ఎన్నుకొని ప్రమాణ స్వికారం చేయించారు ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ జిల్లా మండలాల కులాబాందవులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నాపూర్ లో క్రికెట్ టౌర్న మెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలో మాన్నాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రికెట్ టౌర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు శారీరకంగా మానసికంగా క్రీడలు ఎంతో మేలు అన్నారు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కే తిరుపతిరెడ్డి నర్సింలు, రఘుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, చెన్నప్ప, తిమ్మారెడ్డి, దామోదర్ రెడ్డి, వివిధ గ్రామాల యువకుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి , ట్రాఫిక్ సిబ్బంది సోమవారం మహబూబ్ నగర్ న్యూ బస్టాండ్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, “ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ బిగించుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం” అని చెప్పారు. నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాహనదారులు, ప్రయాణీకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘురామరావు

**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతు భరోసా ఎకరాకు 12000 రూపాయలు ఇవ్వడని వ్యతిరేకిస్తూ మండల కేంద్రములో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రఘురామ్ రావు, మాజీ యంపిపి సేనాపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశం తో రైతు డిక్లరేషన్ పేరుతో డిల్లీలో ఉండే రాహుల్ గాంధీ నుంచి గల్లీ లో ఉండే చోట లీడర్స్ వరకు రైతు భరోసా ఎకరాకు 15000 రూపాయలు ఇస్తామని ఉపదపుడు ఉపన్యాసాల ఇచ్చి, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 420 గ్యారెంటీల హామీలను ఇచ్చి రైతులను, ప్రజలని మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. ఇచ్చిన గ్యారెంటీలో రైతు బందు పేరు మార్చి రైతు భరోసాగా నామకరణం చేసి, వానాకాలం సీజన్ లో రూ. 7,500/- పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు, ఇప్పుడు యాసంగి సీజన్ సమయంలో ఏడాది రెండు పంటలకు 15 వేల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంతకాలనికి ఒక సంవత్సరం తర్వాత ఎకరాకు రైతులకు 12000 రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా హేహమైన చర్య విమర్శించారు. అది ఇచ్చే దానికి కూడా అనేక నిబంధనలు, కోర్రి లు పెట్టె ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి రైతు వ్యతిరేక విధానాలు చేపడితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లుల సంఘం అధ్యక్షుడు శివరాం రెడ్డి, కార్యదర్శి రమేష్ యాదవ్, గోల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాజా, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురేష్ కుమార్, బిఆర్ఎస్ రైతు సమితి మండల అధ్యక్షుడు అర్జున్ రావు, బిఆర్ఎస్ మండల నాయకులు రామచంద్రయ్య, నీరంజన్, అల్తాఫ్, భీరం కృష్ణారెడ్డి, పాండురంగయ్య శెట్టి, అబ్బాస్, తాల్ల కురుమూయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## బాసు హనుమంతు నాయుడు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకుల నిరసన అబద్ధపు హామీలతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఎన్నికల సమయంలో రైతు భరోసా 15 వేలు అందిస్తామని చెప్పి 12 వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని బాసు హనుమంతు నాయుడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి,ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు 15 వేలు ఇవ్వాలని,12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. మిగిలిన రైతులకు రావల్సిన 2 లక్షల రుణమాఫీ ఇంకా తేల్చకుండానే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. 15 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోనేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బసవరాజ్, రాములు,వెంకటేష్ నాయుడు, మాజీ సర్పంచ్ సామేలు,ముని మౌర్య, ఎస్.రాము నాయుడు,రవీందర్,అబ్రహం,కృష్ణ రెడ్డి,నక్క రవి, మల్లాపురం రవి, బోయలగూడెం నాగరాజు, భాసు గోపాల్ గుడిసె నరసింహ,బాసు నాయుడు,రవి నాయుడు, కంగారు తిమ్మప్ప, ముని,జక్కి ఆంజనేయులు,లోకేష్,వీరేష్,పవన్,అనిల్,రాజేష్,తిమ్మప్ప గౌడ్, సురేష్, గోపి,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అడ్డాకులలో నిరసన తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు

**అడ్డాకుల, మేజర్‌న్యూస్ :** ఎన్నికల హామీ ప్రకారం రైతు భరోసాను షరతులు లేకుండా అమలు చేయాలని కోరుతూ సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచనలతో నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15 వేలు అందిస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి ఇవ్వడం అన్నదాతలకు మొండి చేయి చూపించడమేనని విమర్శించారు. ఈ సందర కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, జడ్పీ మాజీ కోఆప్షన్ పొన్నకల్ మహిముద్, మాజీ ఎంపిటిసి రంగన్న గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు పొన్నకల్ కృష్ణయ్య, లంకాల రాజేశ్వర్ రెడ్డి, రమేష్ గౌడ్, కదిరె శ్రీనివాస్ యాదవ్, ఎలుసరి బాలరాజు, బొడ్డు రమేష్ డి.శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్,డేవిడ్, రాములు, జహంగీర్ గోరి, మన్యం, టి వెంకటేష్ యాదవ్, హర్యానాయక్, చిన్న రాములు, పెద్ద రాములు, రవి, శ్రీను, మునగల శేఖర్, బాలయ్య, రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూటకో మాట మారుస్తున్న రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు 6 గ్యారంటీలు అమలుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను దగా చేయడమే కాకుండా రైతులను కూడా నిండా ముంచిందని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి బక్క నర్సప్ప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాన్ కుర్తి వెంకట్ రెడ్డి సుభాష్ భీమయ్య గౌడ్ వెంకట్ రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతు భరోసా పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరుకు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఆరు గ్యారంటీ లలో రైతులకు రైతుబంధు 10వేలకు కాకుండా 15వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కారు నేడు మాటతప్పి రూ 12 వేలు వేస్తామని చెప్పడం పట్ల కాంగ్రెస్ కు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. పంట సాయం చేస్తామని చెప్పి నేడు రైతుల కంట్లో మట్టికొడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమపిలో కూడా సగం మందికి మ్యాపి రాలేదన్నారు అధికారంలోకి వచ్చిన నెలలోనే రైతు రుణమాఫీ రూ:2లక్షలు చేస్తామని చెప్పి ఏడాది గడుస్తున్నా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో రైతులు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా రైతులకు రైతుబంధు,రైతుభీమా నేటికి ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పంట సాయం పెట్టుబడి రూ:15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బలప్ప రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు ధర్నా

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర బి ఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా రైతుబంధు 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ప్రస్తుతం మాట మార్చి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పడం హాస్యాస్పందంగా ఉందని అన్నారు ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## దేవరకద్రలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర రెడ్డి ఆదేశానుసారము కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా ఈరోజు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జట్టి నరసింహారెడ్డి మాట్లాడుతూ కాని హామీలు ఇచ్చి ప్రభుత్వం చేపట్టి నా రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నాడని రైతులకు రైతుబంధు నే కాకుండా మహిళలకు 2500 ఇస్తామని మోసం చేశాడని అదేవిధంగా కేసీఆర్ కిట్టులను కూడా మాయం చేశాడని పింఛన్లు పెంచుతామని చెప్పి అది కూడా చేయలేదని ఆరుగ్యారెంటీలలో కేవలం మహిళలకు బస్సు ఉచితం తప్ప ఏది చేయలేదని అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు రైతు కూలీలు చాలావో బాధపడుతున్నారని గత ప్రభుత్వ పనితీరు చూసుకుంటే ఈ ప్రభుత్వ పని తీరుపై చాలా వ్యతిరేకత చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్ , చల్మ రెడ్డి యుగేందర్ రెడ్డి, ఎండి గౌస్, నరేష్ , రాకేష్ , భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాపాలన కాదు ఇది నయవంచన పాలన కాంగ్రెస్ పై ధ్వజం
### రైతులను ముంచితే మనుగడ అసాధ్యం
### అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు తాయప్ప

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ జయరాములు కు అందజేశారు అనంతరం సంఘం జిల్లానాయకులు పెద్దింటి తాయప్ప మాట్లాడుతూ రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఎరువులు,విత్తనాలు, ఇతర వ్యవసాయ యంత్రాలకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని, బడ్జెట్లో రైతంగానికి అధిక నిధులు కేటాయించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని కొద్దిపాటి రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. రైతులకు రైతు భరోసా అందించడంలో విఫలమైందని అలాగే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశరు.




### మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు

**మల్దకల్ మేజర్‌న్యూస్:** రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ. 15,000 ఇస్తానని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ. 12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం రోజు గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్ర%శీ% లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డి. శేఖర్ నాయుడు, మాజీ ఉపసర్పంచ్ విరేశ్ గౌడ్, తిరుమలేష్ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర రెడ్డి ఆదేశానుసారము కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట రాములు మాట్లాడుతూ రైతుల పక్షాన గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని ఎకరాకు సంవత్సరానికి 10000 కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చారని అయితే గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అబద్ధాలతో హామీలు ఇచ్చి మేము గెలిచి మా పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి గెలిచిన తర్వాత ఈరోజు రైతులకు ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్తున్నారు ఇప్పటికే రైతులకు రైతుబంధు ఎగరగొట్టి రైతులకు ఎగనామం పెట్టిన రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ అని ఇది రైతులకు పూర్తిగా వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు భారం కాకుండా పెట్టుబడిగా రైతుబంధు అనే పథకాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో లేకున్నా మన రాష్ట్రంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన అమలు చేసినటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆ ఘనత కెసిఆర్ ది అని అయితే అలవికాని హామీలు ఇచ్చి ప్రభుత్వం చేపట్టి నా రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నాడని రైతులకు రైతుబంధు నే కాకుండా మహిళలకు 2500 ఇస్తామని మోసం చేశాడని అదేవిధంగా కేసీఆర్ కిట్టులను కూడా మాయం చేశాడని పింఛన్లు పెంచుతామని చెప్పి అది కూడా చేయలేదని ఆరుగ్యారెంటీలలో కేవలం మహిళలకు బస్సు ఉచితం తప్ప ఏది చేయలేదని అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు రైతు కూలీలు చాలావో బాధపడుతున్నారని గత ప్రభుత్వ పనితీరు చూసుకుంటే ఈ ప్రభుత్వ పని తీరుపై చాలా వ్యతిరేకత చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ మాజీ సభ్యులు కరుణాకర్ రెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి మాజీ సర్పంచులు మోహన్ గౌడ్ రవీందర్ రెడ్డి రఘువర్ధన్ గౌడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి వార్డు మెంబర్లు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు ఆల యువసేన నాయకులు పాల్గొన్నారు.



## ఎస్‌టియుటిఎఫ్ సంఘం క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఎస్‌టియుటిఎస్ డైరీలు, క్యాలెండర్స్, నారాయణపేట జిల్లా స్టిక్కర్స్ ఆవిష్కరించడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌టియుటిఎఫ్ సంఘం స్వాతంత్రం రాకముందే ఏర్పడ్డ సంఘం అని ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరము పోరాడే సంఘము, విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరము కృషి చేసే సంఘం అని అదేవిధంగా ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు సక్రమంగా విద్యాబోధన అందించి సకాలంలో పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు నేర్పి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎన్ రాంగోపాల్, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాసులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ విడుదల



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ టీఎస్ యుటిఎఫ్–2025 డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ హెచ్ఎం రమాకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేయాలని కోరారు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి కృష్ణ మాట్లాడుతూ 51 శాతం ఫిట్ మెంట్ లో పిఆర్సి నివేదిక ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డిఎలను వెంటనే మంజూరు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు %య% గంగన్న ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయకులు కే గోపాల్ రజిని బాబు గౌరవ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ బి కృష్ణ పరమేష్ అర్జున్ మాసన్న శేషయ్య తాజుద్దీన్ సునీత అనిత సంధ్య మంగమ్మ ప్రశాంతి యాదమ్మ సుస్మిత తదితరులున్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎంఈఓ గాయత్రి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) ధన్వాడ శాఖ ఆధ్వర్యంలో 2025 సం క్యాలెండర్ మరియు డైరీ లను దన్వాడ మండల ఎంఈఓ గాయత్రి ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయుల్లో దేశభక్తి భావాలు పెంచే విధంగా క్యాలెండర్ ని రూపొందించడం అభినందనీయమని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విశ్వనాథ్ గౌడ్ అధ్యక్షులు సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ రవి వర్మ అశోక్ వెంకటేష్ రాకేష్ సురేఖ శ్రీదేవి స్వప్న అనంత శయన ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి కురువ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని ఎల్లమ్మ గుడి ఆవరణలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమరచింత కురువ సంఘం నాయకులు పూజారి గోపి మాట్లాడుతూ మాదాసి కురువల సమస్యల పరిష్కారం కోసం మాదాసి కురువల్లందరూ ఐక్యమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. రాష్ట్ర సంఘం ఆదేశానుసారంగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు బేజిని రఘు, వీరేష్, సాయిలు, పెద్ద విములన్న, కంకలి ఇందిరమ్మ, వెంకటన్న, నందిమల్ల ఆంజనేయులు, ధర్మపురం శీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో తెలుగు కురుమూర్తి కూతురు భార్గవి అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. భార్గవి తండ్రి కురుమూర్తి గతములో నా కూతురు ఆరోగ్యానికి ప్రభుత్వపరంగా 5లక్షలు సహాయం చేశారని అయిన ఫలితం దక్కలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య శ్రీరంగాపూర్ మండలం బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

### టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి టి.హనుమంతు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుమన్న, చిన్నస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుతూనే ఉపాధ్యాయుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని, మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన డిటెన్షన్ విధానం వల్ల పిల్లలు బడికి దూరమై బాల కార్మికులు తయారయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సమీన్, రమేష్ కోశాధికారి రమేష్ సీనియర్ నాయకులు శివ శంకర్, వెంకటస్వామి, నాయకులు నరసింహ, ఆంజనేయులు, నవీన్,రవి, వెంకటేష్, కొండలయ్య, ఉపాధ్యాయులు నరేష్,మేఘారెడ్డి, మోహన్ రాజు కృష్ణమూర్తి,మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

### ఘనంగా తపస్ ప్యాకెట్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ%అ% సంఘం ఆధ్వర్యంలో ప్యాకెట్ క్యాలెండర్ దాత హరికృష్ణయాదవ్ సహకారంతో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాధికారి శ్రీ కృష్ణారెడ్డి గారు మరియు సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీ నాగార్జున రెడ్డి గారి చేతుల మీదుగా ప్యాకెట్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు గారు మాట్లాడుతూ విద్యార్థులను విద్యతో పాటు నైతిక విలువలను తెలియజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఈ సంవత్సరం పంచ పరివర్తన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సమరత కుటుంబ ప్రబోధయం పర్యావరణ పరిరక్షణ మన సంస్కృతి పౌర నియమావళి వంటి కార్యక్రమాలతో ఉపాధ్యాయులు విద్యార్థులను మేటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను విద్యను అందించడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరించడంలో సంఘ పరంగా ముందు ఉంటూ విద్యార్థులకు జాతీయ భావాలను తెలియజేస్తూ వివిధ రంగాలలో రాణించడానికి కృషి చేస్తామని తెలియడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ గుంపు బాలరాజు గారు మేడం ప్రభాకర్ గారు తిరుపతయ్య , చంద్రకాంత్ నరేష్ సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నవ్య శ్రీ అరుణ సంజీవ్ కనకప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాయ మాటలు చెప్పి రైతన్నల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్ తిరుపతయ్య



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎల్ రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటలకు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి 12 వేల రూపాయలు ఇస్తామని మాట మార్చేసిందని అన్నారు ఏటా 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరకు 12000 రూపాయలు ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ హామీపై నిరసన మాయ మాటలు చెప్పి రైతన్నల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చినాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్ లో ఎమ్మెల్యేలు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రతి ఒక్క రైతన్నకు ఎకరానికి 15000 చొప్పున రైతు భరోసాను అమలు చేసే వరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగం పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవికుమార్. కానుగంటి నారాయణ. రామస్వామి. హనిమి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దళితుల భూముల్లో సబ్ స్టేషన్ నిర్మించుదని తాసిల్దార్ కు వినతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామంలో దళిత భూముల్లో సబ్టేషన్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నది కాబట్టి వెంటనే పనులను నిలుపుదల చేయాలని ఎం ఎస్ పి ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ తిలక్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్పీ జిల్లా కో కన్వీనర్ గట్టు స్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజేందర్ గంగారం సుందరమ్మ నారాయణమ్మ ఎల్లమ్మ గంగమ్మ రాములు స్వామి తదితరులున్నారు.

## రైతును రాజు చేసిన ఘనత కెసిఆర్ ది: రాములు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు 15,000 రూపాయలు ఇవ్వాలని పెబ్బేరు మండల టౌన్ బి ఆర్ ఎస్ వనం రాములు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది. పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే కె సి ఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దండగ కాదు వ్యవసాయం పండగ అనేలా చేసి చూపించిన ఘనత కెసిఆర్ ది. ఎన్నికల వేల నేనేమన్న దేడ్డిమాక్ గానే రైతు బంధు ఏయక పోవడానికి అంటివి మరి సంవత్సరం కావస్తున్నా రైతుబంధు వెయ్యలేదు, అది ఏయకపోగా నువ్వు చెప్పిందే కదా ఎకరానికి 15,000 అని మళ్లీ ఇప్పుడు మాట మార్చి 12,000 అంటున్నావ్. కె సి ఆర్ 10,000 ఇస్తుంటే బిచ్చగాలమా అని అంటివి, మరి నువ్వు చెప్పింది అన్న ఇవ్వు అంటే అది లేదు. నువ్వు చెప్పే మాటలకు అంతుఅదుపు లేదా? కల్యాణ లక్ష్మి కేసీఆర్ లక్ష అంటే నువ్వేమో లక్ష తులం అంటివి, రైతుబంధు కెసిఆర్ 10,000 అంటే నువ్వేమో 15,000 అంటివి, పెన్షన్ లు 4,000 అంటే 6,000 అంటివి, రుణమాఫీ లక్ష అంటే 2 లక్షలు అంటివి, ఏ పని పరిపూర్ణంగా చేయకపోతివి మళ్లీ నిన్ను ఎగవేతల రెడ్డి అని అనాల్సిందే కదా అని అన్నారు. నువ్వు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు బి ఆర్ ఎస్ తరుపున పోరాటాలు చేస్తాం అని బి ఆర్ ఎస్ హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్ విశ్వరూపం శంకర్ నాయుడు రాజశేఖర్ గోవిందు నాయుడు మధు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, యాదగిరి, గట్టు మొగులయ్య, రామన్ గౌడ్, గోవిందు నాయుడు, వెంకటయ్య వేణు గోపాల్, బాలస్వామి, శ్రీరాములు, బీచుపల్లి, రాజశేఖర్ గౌడ్, చెన్నయ్య, బాలస్వామి, రాముడు, మూర్తి, నాగిరెడ్డి, పరమేష్నాయి, సందీప్, మన్యం, కొండల్ హర్షవర్ధన్ రెడ్డి, గోకరి, పబ్బ శేఖర్ గౌడ్, బస్వరాజ్ గౌడ్, వేణు, వడ్డే సీను, సురేష్, రాముడు ,రమేష్, సేకరాచారి తదితరులు పాల్గొన్నారు.

### అమిత్ షాను భర్త రఫ్ చేయాలి

### -బిజెపి కార్యాలయం ముట్టడిలో- మాలల జేఏసీ డిమాండ్



**పాలమూరు మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రా హెూం మంత్రి అమిత్ షాను వెంటనే భర్త్ రఫ్ చేయాలని మాలల జేఏసీ ప్రతినిధులు నరసింహ, కంచిమి గోపాల్,యాదయ్య డిమాండ్ చేశారు. పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాలలు జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి పార్టీ కార్యాలయం ముట్టడి చేపట్టారు. అమిత్ షా ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, భేషరతుగా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి, మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని,బిజెపి భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాలల జేఏసీ నాయకులు యాదయ్య, కేశవులు, నర్సింలు, రాజు, యాదయ్య, శ్యాంసుందర్, చెన్నయ్య, బాలరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన వడ్డీ శేఖర్ నరసింగయపల్లి దగ్గర రోడ్డు యాక్సిడెంట్ లో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి లు 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట పాకుల శంకర్ ఈశ్వరయ్య ఎరుకలి శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంత్ హోటల్‌ను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని హోటల్ ప్రశాంత్ ను ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం సోమవారం తనిఖీ చేశారు హోటల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా తనిఖీ చేయడం జరిగింది ఇట్టి తనిఖీలో భాగంగా, చికెన్ బిర్యాని మరియు కొన్ని ముడి పదార్థాలను సేకరించడం జరిగింది వీటిని నాణ్యత ప్రమాణాల కోసం స్టేట్ ఫుడ్ లాబరేటరీ పంపించడం జరుగుతుంది. ఏమైనా కల్తీ నిర్ధారణ జరిగితే చట్టపరంగా క్రిమినల్ కేస్ రిజిస్టర్ చేపడుతుంది అలాగే హోటల్లో అపరిశుభ్ర వాతావరణమునకై నోటీసు జారీ చేయబడింది మరియు కేసు రిజిస్టర్ చేయబడింది. ఈ తనిఖీలలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి విజయ్ కుమార్ మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్, శ్రీలత జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, మనోజ్ కుమార్, ఇంచార్జ్ ఆఫీసర్ మరియు కరుణాకర్, అంజలయ్య ఆఫీస్ సబార్డినేట్ ఉన్నారు.

## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జనాపూర్ గ్రామానికి చెందిన బిట్లపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ గారి పంచనామా అనంతరం %దీ% శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

## ఈనెల12న కబడ్డీ టోర్నమెంట్

**మక్తల్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12 న మల్లెపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 10 వెలు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంపైర్ నిర్ణయం తుది నిర్ణయం , క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువకులు 9505151700, 8466099088, 8897364624 లకు సంప్రదించగరలని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న అయిజ ప్రీమియర్ లీగ్ 9 నాలుగో రోజు క్రికెట్ ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** క్రికెట్ టోర్నమెంట్ నాల్గవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతాపార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ఇలాంటి ఐపీఎల్ మన అయిజలో నిర్వహించడం అది కూడా 9 సంవత్సరాలు నిరంతంగా కొనసాగించిన యాజమాన్యానికి నవదీప్, మల్లికార్జున్, కరాటే వేణు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం ముందు ముందు చాలా మంది యువత ఇదే విధంగా ముందుకెళ్లి క్రికెట్ తో పాటు మరిన్ని క్రీడలు నిర్వహించాలని, క్రీడలను నిర్వహించి వారితో ఆడిపించడం వలన శారీరక దృఢత్వం మరియు మానసికంగా దృఢత్వం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఇక్కడ ఆడే యువత చాలా అద్భుతంగా ఆడుతున్నారని రాష్ట్రస్థాయిలో మరియు జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి మరియు ప్రదీప్ స్వామి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, పోతుల రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగు భూమి ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేల రైతు భరోసా ఇస్తాం

### - ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** హైదరాబాదులో శనివారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో రైతు సంక్షేమ ప్రధాన ఎజెండాగా క్యాబినెట్ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని,రైతు సంక్షేమ మే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు మరియు అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల తరఫున లేక ధన్యవాదాలు తెలియజేశామని ఎమ్మెల్యే డాక్టర్ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన కేబినెట్ సమావేశం సాగు భూమి ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేల రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని రైతు భరోసాకి ఆమోదముద్ర ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు రేషన్ కార్డుల జారీ,సన్న బియ్యం పంపిణీ, మొదలైన ప్రజా సంక్షేమ లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లోని రైతులకు ప్రకటించిన సన్నాలకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ రైతులందరికీ అందజేయడం జరిగింద ని,అర్హులైన రైతులకు రుణమాఫీ కావడం జరిగిందని రెండు లక్షల పైనున్న రైతులకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల జరగలేదు వాటిని కూడా వ్యవసాయ శాఖ మంత్రి గౌరవ ముఖ్యమంత్రిగా అదృష్ట తీసుకువెళ్లి త్వరలో వారు కూడా కావడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం పంట నష్టపరిహారం కూడా అచ్చంపేట నియోజకవర్గంలో రైతులకు పరిహారం నేరుగా వారి అకౌంట్లోనే జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నరసింహారావు , కో ఆప్షన్ రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత సంరక్షణతో పాటు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకము

### - సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రజల భద్రత సంరక్షణతో పాటు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయొచ్చని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన కోడేరు కొల్లాపూర్ పెంట్లవెల్లి మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన 100 సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ సంతోష్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఏర్పాటు,సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడం, ద్వారా నేర నియంత్రణ సాధ్యమవుతుందని, స్థానిక నాయకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం సంతోషదాయకమని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. %జజు౦% కెమెరాలు ప్రధానంగా భద్రత పెంచడంలో సహాయపడతాయి. అవి దొంగతనాలను నిరోధించడంలో, క్రైమ్ ప్రివెన్షన్‌లో, రోడ్లపై ట్రాఫిక్ పర్యవేక్షణలో, ప్రజా ప్రదేశాలలో సురక్షిత వాతావరణాన్ని ఏర్పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. నేర పరిశోధనకు అనువైన వాతావరణం నెలకొల్పడంతో పాటు ప్రజల భద్రత సంరక్షణతో చర్యలకు ఎంతగానో సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆకస్మిక సంఘటనలను ట్రాక్ చేసి, భద్రతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మరిన్ని ఆధునిక సిస్టమ్స్, రిమోట్ మానిటరింగ్‌ను అందించడంలో, మీరు మీ స్మార్ట్‌ఫోన్ ద్వారా లేదా కంప్యూటర్ ద్వారా కెమెరా ఫీడ్స్‌ను చూసుకోవచ్చు.ముఖ్యంగా పట్టణాలు గ్రామాల్లో దొంగతనాలు, వివిధ నేరాలు అరికట్టడానికి పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దోపిడీలు ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి వారి వారి గృహ సముదాయం, కాలనీలలో సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజ అభివృద్ధి కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తుంటారు, వారికి విధి నిర్వహణలో సీసీ కెమెరాల అవసరం ఎంతైనా ఉందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలకు కృతజ్ఞత తెలియజేశారు.

## అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను పిజి కోర్సులో బోధించడానికి తెలుగు, జువాలజీ, సబ్జెక్ట్స్ మరియు డిగ్రీ కోర్సు లో బోధించడానికి పొలిటికల్ సైన్స్ (ఉర్దూ మీడియం) సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీలో (పోస్ట్ గ్రాడ్యుయేషన్)లో సంబంధిత సబ్జెక్టులో 55% శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్, స్లెట్, సెట్, పి హెచ్ డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు, అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల 8న సాయంత్రం నాలుగు గంటలలోపు యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆఫిస్లో దరఖాస్తు చేసుకోవాలనారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో, 9న ఉదయం 11:00 గంటలకు యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష) హాజరు కావాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ తేలియజేసారు.

## రైతు భరోసా పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పినందుకు నిరసన కార్యక్రమాలు

### - మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి 12000 ఇస్తామని మాట తప్పి తప్పినందుకు నిరసనగా తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నేటి నుంచి ఈనెల 10 వరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయలలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈనెల 8న ఆత్మకూర్, అమరచింత 9న కృష్ణ, మాగనూర్ 10న నర్వ, ఉట్కూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమాలకు ఆయా మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757